"అక్కడినుంచే వచ్చిందండీ ఉత్తరం" అన్నాడు గురుమూర్తి అపురూపంగా ఆ కవర్‌ని చూసుకుంటూ.

అయ్యా! గురుమూర్తి అన్నాడే పై మాట? అది నేను మీకు చెప్పదామనుకుంటున్న 'గురుమూర్తి ప్రేమ కథ'కి దరిదాపు ఉపసంహారం లాంటిది. 'మరి, ముగింపుతో మొదలు పెట్టావేమిటయ్యా కథ?' అని మీరు అడగవచ్చు. దానికి రెండు కారణాలు.

జీవితం ఒక వలయం అనుకుంటే, దాని పరిధి వెంట ప్రయాణించుదాం అనుకున్నప్పుడు ఏదో ఒక బిందువు దగ్గర ప్రారంభించి సాగిపోవాలి. వలయ పరిధి ఆద్యంతాలు గీసిన వాడికి తప్ప ఎవరికీ తెలియవు కదా?

పైగా, గురుమూర్తి ప్రేమకథని ఎవరో ఒకరికి చెప్పెయ్యాలి అనే నా తపనకి ( దీన్నే 'కడుప్పొంగు' అని మోటుగా అంటూంటారు కొందరు ) వాంది, అతని ఆ ప్రేమ కథ ఉపసంహారం తోనే ప్రారంభం అయింది. అంతే కాదు, గురుమూర్తి 'సమకాలీన సగటు మనిషి'గా తన జీవితాన్ని ఆ బిందువు దగ్గిరే ప్రారంభించాడు అని నా అభిప్రాయం. కాబట్టే అతని జీవిత వలయ పరిధి మీద ఆ బిందువు నుంచే 'నడక' ప్రారంభించాను. కాని, మీకు ఈ కథ తలా, తోకా అందాలి కాబట్టి, మరి నేను మిమ్మల్ని 'ఫ్లాష్‌బాక్' లోకి తీసుకు వెళ్ళవలసి ఉంటుంది.

గురుమూర్తిని నేను నాలుగేళ్ళ బట్టీ ఎరుగుదును. అంతకు ముందు మేము ఎప్పుడూ పరస్పరం పరిచితులు కాదు. ఉద్యోగ సందర్భంలో ఇద్దరం ఒకేసారి, ఒకే చోట అప్పాయింట్ అయ్యాం. నా ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా, ఒక విధంగా నా ఇష్టానికి వ్యతిరేకంగాకూడా నేను గురుమూర్తికి గొప్ప 'సన్నిహితుడు'గా, అయ్యాను. ఎంత సన్నిహితుడుగా అంటే, అతనికి సంబంధించిన ఎంత మున్నితమైన రహస్యమైనా, నాకు తెలియనిది అతని వద్ద ఏదీ లేదని అంటే అతిశయోక్తిగా కనిపించే కటిక నిజం.

నిజానికి, నన్ను తన జీవితానికి అంత దగ్గరగా లాక్కుని, గురుమూర్తి నష్ట పోయాడు అనేది ఇంకో కటిక నిజం. మనిషి వ్యక్తిత్వానికి బొమ్మా, బొరుసూ ఉంటాయి. బొరుసు బహిర్గతమైతే మనిషి అవహాస్యం పాలు, అవమానం పాలు అవుతాడు. నన్ను సన్నిహితుడుగా చేసుకుని, తనంత తానుగా, తన లోని 'బొరుసు'ని నాకు చూపించి, నా దృష్టిలో చులకనై పోయాడు గురుమూర్తి.

అబ్బే! ఊహూ! ఇది కాదు గురుమూర్తి ప్రేమకథని చెప్పే పద్ధతి. మిమ్మల్ని పజిల్‌లో, చిక్కుల్లో పెట్టకుండా సూటిగా చెప్పేస్తాను. అయితే, చిన్న మనవి. మీరు అతని ప్రేమ కథని తెలుసుకోవాలంటే, మధ్య మధ్య కొంత సేపు నా స్వంత గొడవ కొంత భరించక తప్పదు.

నే నెప్పుడో చిన్నతనంలో ఎనిమిదో తరగతి లోనో, తొమ్మిదో తరగతిలోనో అనుకుంటా, ఎ. జి. గార్డినర్ వ్రాసిన 'అంబ్రెల్లా మోరల్స్' (గొడుగు నీతులు) అనే పాఠాన్ని చదువుకున్నాను. నా మస్తిష్కంలో ఇప్పటికీ కూడా స్పష్టంగా, ముద్ర కొట్టినట్లుంది ఆ వ్యాసం. మనిషి తన లోని మరో 'తన' ( ఈ 'తన'నే కాబోలు అంతరాత్మ అంటారు )తో ఏ విధంగా దోబూచులాడతాడో, తను చేసే ప్రతి పనికీ తన అంతరాత్మకు సంజాయిషీ ఇచ్చుకుని, సమాధాన పరిచి, ఎలా సంతృప్తి పడతాడో చక్కగా వ్రాశా రాయన. అప్పట్నుంచీ నా కెదురయ్యే ప్రతి మనిషిలో అంతర్గతంగా ఉండే వ్యక్తిత్వపు బొరుసుని చూడాలి అనే జిజ్ఞాస, ప్రయత్నం ఎక్కువయ్యాయి నాకు. ఒక 'మరీ వాస్తవికవాది'గా, ఒక 'మరీ సున్నితత్వం లేని' వ్యక్తిగా పది మంది చేత అనిపించుకున్నాను. అయితే, నాలో 'మంచితనం' అనే ఒక పదార్థం చాలా ఎక్కువగా ఉన్నట్లు లోకం గుర్తించింది. అందుకే నాలో ఆ సోకాల్డ్ 'సెన్సిటివ్ నెస్' ( నా ఉద్దేశంలో ఫూలిష్ సెంటిమెంట్స్ ) లేకపోయినా లోకం నన్ను వెలి వెయ్యకుండా, తనలో ఒకటిగా ఉండనిచ్చింది.

మంచితనం అనేది ఒక్కొక్కప్పుడు తనకూ, పరులకూకూడా అపకారం చేసే సందర్భాలు జీవితంలో తటస్థ పడుతూ ఉంటాయి. నా 'మంచితనం' కారణంగానే నేను గురుమూర్తికి 'మరీ సన్నిహితుణ్ణి' కావటం అనే శిక్షను అనుభవించ వలసి వచ్చింది. ఆ నా 'మంచితనం' కారణంగానే గురుమూర్తి పట్ల నాలో చాలా చాలా చులకన భావం ఏర్పడింది.

## 2

మా జట్టు సరిగ్గా అర డజను మంది ఒకేసారి మదరాసులో మూడు నెలల ట్రెయినింగ్ పొంది, కాకినాడ ఆఫీసులో అప్పాయింట్ అయ్యాం. నాకు విశ్వపతితో ఎక్కువ సాన్నిహిత్యం, స్నేహం ఏర్పడ్డాయి, ఇద్దరివీ ఒకే భావాలు కావటం వల్ల. అంతే కాదు, అతను నా లాంటి 'మెతక' ( అదే లెండి 'మంచి' ) వాస్తవికవాది కాడు. నమ్మిన విషయాన్ని లొసుగు లేకుండా, స్పష్టంగా, నిర్మొహమాటంగా, సూటిగా మాట్లాడగలడు. అందుకే అంతరాంతరాల్లో నాకు అతనిపై 'గురుభావం' లాటి దేదో ఉంది.

ఆ రోజు గురుమూర్తి ఆనందం చూస్తూ ఉంటే, మిగిలిన మా అయిదు గురికీ దాదాపు మతి పోయింది. ఏ మాట కా మాటే చెప్పుకోవాలి. పాపం! గురుమూర్తి తన ఆనందం విషయాన్ని మాకు ప్రదర్శించాలని మాత్రం ప్రయత్నించ లేదు. ( "నిజానికి తన ఆనంద ప్రకటన అందరికీ తెలియాలనే అతని అభిలాష. అయితే, తను దాచాలని ప్రయత్నం చేసినట్టూ, మనమంతా బలవంతాన కనిపెట్టేసినట్టూ. . . ఇదంతా అంతరాత్మతో దొంగాట." ఇవి నా మాటలు కావు. విశ్వపతి మాటలు. అంతరాంతరాల్లో వాటితో నేను ఏకీభవిస్తాను. ఎటొచ్చీ అతనిలా పైకి అనడానికి 'మంచితనం' అడ్డొస్తుంది. ) కాని, 'కస్తూరి పరిమళాన్ని ఒట్టేసి చెప్పక్కర్లే'దన్నట్లు, అతని అసాధారణ ఆనందం మాకు ఇట్టే తెలిసిపోయింది.

"ఏమిటి, మూర్తిగారూ! అంత ఆనందంగా ఉన్నారేమిటి? ఆ ఆనందం మాకూ కాస్త పంచండి" అన్నాడు రంగనాథ్.

తను మరీ సంతోషంగా ఉన్నట్లు మేం అంతా కనిపెట్టామని, సిన్సియర్‌గా కొంచెం సిగ్గు పడ్డాడు గురుమూర్తి. ( "చూశావా, ఈ ద్విపాత్రాభినయం తనలో తనే! దీన్నే ఏకత్వంలో భిన్నత్వం అంటారు." విశ్వపతి. "ఊరుకోవయ్యా, పతీ! అతను వింటే బాధ పడతాడు." నా మంచితనం. ) కాని, మా ప్రశ్నకి అతను చెప్పిన కారణం మమ్మల్నందర్నీ మరీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

"అబ్బే! మరేం లేదండీ! మామిత్రుడు— అదే నా ప్రాణ స్నేహితుడు— జార్జి ఉత్తరం రాశాడు." అపాలజిటిక్‌గా ఉంది గురుమూర్తి కంఠం. ( "అపాలజిటిక్‌గా ఉన్నది గురుమూర్తి వ్యక్తిత్వం తాలూకు 'బొమ్మ' కంఠం. 'బొరుసు' ది గర్వంగా ఉంటుంది." నా భావం ఎప్పుడూ బయట పడటానికి విశ్వపతి వాక్కునే ఆధారం చేసుకుంటుంది. )

సిహెచ్. సీతారామ శాస్త్రి

గురుమూర్తి సమాధానం విని, ఖంగు తిని, చుట్టు పక్కల పరిశీలనగా చూశాను. అనుకున్నంతా అయింది. అతని సమాధానంపై తమఅభిప్రాయాల్ని కేవలం ముఖ భంగిమతో సరిపెట్టలేక పోయారు మా వాళ్ళు.

"ఏమిటండీ మరీ విచిత్రం! ఈ ప్రపంచంలో మీ ఒక్కరికే ఫ్రెండ్ ఉన్నట్లుంది మీ వాలకం. ఫ్రెండ్ ఉత్తరం వ్రాస్తే లాటరీలో లక్షలు కొట్టినంత ఆనందం దేనికి? ఇటీజ్ ఎ కాజువల్ మేటర్" అన్నాడు వీర్రాజు నిరసనగా. అతని నాలుక మహా వాడి.

ఖంగారుగా గురుమూర్తి ముఖం లోకి చూశాను. జాలితో కన్నీళ్ళు వచ్చినంత పనైంది నాకు, చిన్నబోయిన అతని ముఖం చూస్తే.

"మీకు నా జార్జి గురించి కాని, అతని స్నేహం గురించి కాని, అసలు స్నేహానికి సరైన నిర్వచనం కాని ఏమాత్రం తెలియదని చెప్పడానికి విచారిస్తున్నాను. అసలైన స్నేహం, అసలైన స్నేహితుడు ఈ కాలంలో ఏ పదికోట్ల మందిలో ఒక్కరికో దొరుకుతారు. అంత అపురూప వరం అది. అది నాకు జార్జి రూపంలో దొరికింది. మీరు చెప్పే 'ఫ్రెండ్స్'కీ, నా ప్రాణ మిత్రుడు ( "జార్జి నిజంగా నాకు చాలా ప్రాణ మిత్రుడు సుమా!' అని తన అంతరాత్మనే ఒప్పించే ప్రయత్నమే, ఈ ప్రాణ శబ్దం మీద ఒత్తిడీ, పదే పదే జార్జి గురించి అవసరం ఉన్నా లేకున్నా, ఎవరి దగ్గర పడితే వారి దగ్గర ఇలా మాట్లాడుతుండటమూను" అని ఎప్పుడో ఒకసారి ఈ స్నేహ భాగవతం గురించి విశ్వపతి అన్నట్లు గుర్తు ) జార్జికీ ఏ పోలికా లేదు ..." ఉక్రోషంగా, ఉద్రేకంగా, పది నిమిషాలు ధారాళంగా సాగిన గురుమూర్తి ఉపన్యాసం లోని స్నేహం, జార్జి, జార్జి స్నేహలత, తమ ఇద్దరి స్నేహ బాంధవ్యం వగైరా విషయాలు వింటూ ఉంటే, కొంచెం సేపు కథల్లో, సినిమాల్లో కనిపించే మిత్రు లేమో ఈ జార్జి, గురుమూర్తి అనిపించకపోలేదు మాకు.

గురుమూర్తి ఉపన్యాసం ఆపి, విజయగర్వంతో చూశాడు మా కేసి. ( "మన మౌనం అతని నమ్మకాల్ని బలపరిచి, అంతరాత్మ పీక నొక్కుతుంది కదా!" విశ్వపతి వ్యాఖ్యానం. )



"మీ రేమనుకున్నా, అన్నా ఒక్క చేదు నిజం చెప్పాలని ఉంది, మూర్తి గారూ! 'మనిషి' అనే వలయంలో ఇమిడి లేని. . . అంటే కొంచెం వివరంగా ... లోభం, మోహం, స్వార్థం, అవసరం, కృతజ్ఞత వగైరా పరిమితులకి అతీతమైన స్నేహం అనేది నిజ జీవితంలో దొరకటం దుర్లభం." ఇదికూడా సహజంగా విశ్వపతి అన్న మాటలే. ఈ నాటికీ విశ్వపతి ఇచ్చిన ఏ స్టేట్‌మెంట్ నైనా అసత్యం చేయగల అనుభవం నాకు కాని, నాకు తెలిసి ఉన్నంత వరకూ మరెవ్వరికీ కాని కలగలేదు. అంత స్థిర సత్యాలు మాట్లాడతాడు విశ్వపతి.

కాని, విశ్వపతి సరిగ్గా ఆ మాట అన్న చెడ్డ క్షణాలలోనే నా లోని 'మంచితనం' మేల్కొనటం జరిగింది. అదెలా జరిగిందంటే. . :

విశ్వపతి ఆ మాట అనగానే గురుమూర్తి వంక చూశాను. అతని ముఖంలో ఇలా చదువుకున్నాను: 'నిజమే! విశ్వపతి మాటల్ని కొట్టి వేయడానికి లేదు. తను ఈ నాటి వరకూ చూసిన జీవితం, తన మేధ ఈ నాటి వరకూ చూసిన మానవచరిత్ర అతని మాటల్ని బలపరుస్తూనే ఉన్నాయి. కాని. . . కాని, ఆ మాటల్ని తను నమ్మితే, స్నేహం, జార్జి వగైరా పదాల నాధారంగా తను నిర్మించుకున్న 'స్నేహ సిద్ధాంత సౌధం' నిలువునా కూలిపోతుందే! ఎలా? ఈ పరిస్థితిలో తన నమ్మకాలను వమ్ము కాకుండా కాపాడి, తన నుద్ధరించే వారు లేరా?' ఈ భావన గురుమూర్తి ముఖంలో చదివాక, నాకు చాలా జాలి వేసింది. ఆ జాలి వెళ్ళి, నా మంచితనాన్ని లేపి పిలుచుకు వచ్చింది. అది వచ్చి నన్ను కాటేసింది.

"చూడు, పతీ! ఏ అనుభవం లోకి రానంత మాత్రాన నిజం అబద్ధం అయిపోదు. (ఈ మాట శుద్ధ అబద్ధం. అనుభవంలోకి వచ్చేదాకా నిజం, నిజం కాదు అన్నది పచ్చి నిజం. ఉదాహరణకి 'నిప్పు కాలుతుంది' అనే సత్యం ప్రతి వాడికీ కేవలం స్వానుభవం వల్లనే తెలుస్తుంది. స్వానుభవమే సత్యం కాకుంటే 'చరిత్ర పునరావృత్తమౌతుంది', 'అనుభవమైతే కాని తెలిసి రాదు' అనే మాటలు మానవ జీవిత నిఘంటువులో ఉండేవి కావు.) వారిద్దరి మధ్య స్నేహాన్ని ఏ బుర్రతో నిర్వచించకు" అన్నాను నేను విశ్వపతితో. అతను నాతో వాదం పెట్టుకో లేదు (ఎందుకు పెట్టుకో లేదో నాకు తెలుసు). గురుమూర్తి ముఖం వెలిగిపోయింది.

విశ్వపతి అభిప్రాయంతో నేను మాటకి నూరు పాళ్ళూ ఏకీభవిస్తున్నా. అయితే, అతని లాగా ఆ అభిప్రాయాన్ని నిష్కర్షగా, పైకి చెప్పి, గురుమూర్తి తన కూలిపోయిన నమ్మకాలను చూసి ఏడుస్తూ ఉంటే చూడలేను. అదీ నా 'మంచి'. చూశారా, మాస్టారూ, నేను నా మంచితనంతో గురుమూర్తి నెలా వంచిస్తున్నానో? అతణ్ణి ఓదార్చాలనే నిజమైన సద్బుద్ధితో అతని వాదాన్ని సమర్థించాను. విశ్వపతిని నా ఇష్టానికి వ్యతిరేకంగా ఖండించాను. తద్వారానే పునాదులు లేకుండా కదులుతూన్న గురుమూర్తి ఊహా సౌధానికి మరో అంతస్తు లేపాను. అత ణ్ణింకా అజ్ఞానంలోకి తోశాను (ఇలా చేసి, ఆటోమాటిక్‌గా అతనికి డియరెస్ట్ ఫ్రెండ్ నైపోయి, జిడ్డు లాటి అతణ్ణి భరించవలసి రావడం అనే శిక్షని, నా 'మంచి చేసిన వంచన' ఫలితంగా పొందాను).

పైగా, బొత్తిగా అర్థం పర్థం లేకుండా, అతను ఆధారం లేని అంతస్తులు నిర్మిస్తూ ఉంటే, జాలిగా, వెటకారంగా నవ్వుకోకుండా ఉండలేక పోయాను. ఎందుకంటే, నేను మనిషిని మాత్రమే కదా? ఎటొచ్చీ, మంచి మనిషిని కాబట్టే బయట పడలే దంతే.

"న న్నర్థం చేసుకుని, సానుభూతి చూపించే వారు ఈ కొత్త ప్రదేశంలో మీ రొక్కరే నండీ! నిజానికి జార్జి ఎంతో మీరూ అంతే నాకు." ఇలా నాతో గురుమూర్తి అన్నప్పుడు, నా మస్తిష్కానికి అతని హృదయంలో అత్యంత మహోన్నతమైన విలువ ఉన్న వ్యక్తితో సమానమైన స్థానాన్ని నాకు ఇచ్చాడన్న ఆనందం కన్నా, అతి తొందరపాటుతో, క్షణంలో కలిగిన ఏదో భావోద్రేకపు పొంగుని నిజమని భ్రమించి, వెంటనే నిర్ణయాలు తీసుకునే తక్కువ రకం వ్యక్తి, బలహీన మనస్తత్త్వం గలవాడు అనే భావనే ఎక్కువగా కలిగింది. ఆ భావన అతని మీద కొంచెం వెగటు కలిగించింది. అయితే, ఆ వెగటుని ఏ రూపేణా అతనికి వ్యక్తపరిచినా అతను గిలగిల్లాడతాడని గ్రహించి, మంచితనం ముసుగులో, చిరునవ్వు తొడుగులో, "అవునండీ! నాకూ మీ రంటే గొప్ప స్నేహభావం పొడసూపుతూంది" అనే సానుభూతి కోసం అనవసరంగా పొడిగించిన చెత్త వాక్యంలో ఆ వెగటుని దాచి, అతనికి మరింత సన్నిహితుడ నయ్యాను.

## 3

గురుమూర్తి ఆ స్నేహ భాగవతం, వారి ఉత్తర ప్రత్యుత్తరాల ప్రహసనం ఒక నెల్లాళ్ళ పాటు గొప్ప ముమ్మరంగా సాగింది. గురుమూర్తి దిన చర్య, కాల కృత్యాలు, ఆఫీసు, నిద్ర, భోజనం తప్పిస్తే, మిగిలిన దంతా జార్జికి ఉత్తరాలు వ్రాయటం లోనే గడిచేది. రోజుకో కవరు, ఎక్స్‌ట్రా పోస్టేజీతో ఖచ్చితంగా వెళ్ళేది విజయవాడ. ఒక్కో రోజు రెండు, మూడు కవర్లు కూడా వెళ్ళేవి. ఈ ఉత్తరాల ప్రహసనంలో గురుమూర్తి మంచి జార్జికి ప్రయాణించిన ఉత్తరాల ద్వారాను, వైస్ వెర్సా ద్వారాను పేపర్ వర్తకులు, సిరా వర్తకులు, ఎలెక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ విపరీతమైన లాభాలు ఆర్జించి ఉంటారు అనే నా ఊహ తప్పు కాదనుకుంటాను. "ఫలానా రోజున జార్జి మంచి ఉత్తరం వస్తుంది" అని ముందుగానే చెప్పగలిగే వాడు (అయితే, అంత భారీ ఎత్తున వాళ్ళు ఏం వ్రాసుకునే వారూ? అని మాత్రం నన్నడక్కండి. ఓపిక ఉంటే ఊహించండి. లేకుంటే మానెయ్యండి).

ఈ తతంగం చూసి, అప్పుడప్పుడు నా, విశ్వపతుల విశ్వాసాలు దెబ్బ తింటాయా ఏం? అనికూడా అనిపించేది.

ఈ నెల్లాళ్ళ లోనూ గురుమూర్తిని 'మేన్ ఆఫ్ మూడ్స్' అని బిరుద ప్రదానం చేసి, వెలి వేశారు మా వాళ్ళు నలుగురూను. అతను ఏ క్షణంలో ఎలా ఉంటాడో ఎవరికీ తెలిసేది కాదు. ఆడవాళ్ళేడుస్తూంటేనే అసహ్యించుకునే నేను చీటికీ మాటికీ అతని 'మూడ్స్' లో కళ్ళ నీళ్ళు చూసి, ఏవగించుకునేవాణ్ణి లోలోపల.

అందరూ ఎంతో ఆనందంగా ఉన్నప్పుడు హఠాత్తుగా అతనికి విచారం మూడ్ వచ్చేస్తూ ఉండేది. మొహం తిరిగి పడతాడేమోనని భయం వేసేది. మొదట్లో కంగారు పడినా, రాను రాను చిరాకు కలగటం మొదలు పెట్టింది అందరికీ. ఎవరికీ ఏమీ చెప్పే వాడు కాదు.

అంతా ఏదో సీరియస్‌గా ఉన్నప్పుడు సడన్‌గా అత నొక్కడికీ ఉల్లాసపు మూడ్ వచ్చేసి, నానా అల్లరి చేసేసి, ఎవరో ఒకరి చేత చీవాట్లు తిని, చిన్న బుచ్చుకుని, నా చేత ఓదార్చబడి, నన్ను మరీ మరీ ఆత్మీయుడుగా భావించేసుకొని, నా దృష్టిలో మరీ మరీ పలచనై పోతుండే వాడు.


దాదాపు నెల దాటేసరికి, మా ఇద్దరి మధ్య గల సాన్నిహిత్యం గురుమూర్తి ద్వారానే అతని స్నేహ బండారం బయట పెట్టింది. ఇతనికీ, జార్జికీ ఉన్న స్నేహానికీ, ఇతని 'మూడ్స్' అనే విపరీత ప్రవర్తనకీ చిన్న సంబంధం ఉంది. అదే గురుమూర్తి ప్రేమకథ నంబర్ వన్.

ఒక చిన్న మనవి. నేను గురుమూర్తి ప్రేమ కథని నా పరంగా చెబుతున్నాను. ఇది చదివి, విశ్వపతి చాలా కఠినాత్ముడనీ, గురుమూర్తి విలన్ అనో, పిచ్చివాడనో, లేక మరొకడనో అనీ, జార్జి ఫలానా లాటి వాడనీ, మాధురి, వసుధ, భవాని ఫలానా లాటి వాళ్ళనీ—మీ రేదో అభిప్రాయా లేర్పరిచేసుకుంటే, దానికి నా బాధ్యత ఏమీ లేదు. మీరు ఏర్పరుచుకున్న అభిప్రాయాలకి అనుగుణంగా ఈ వ్యక్తు లెవరైనా ప్రమోద విషాదాదు లేవైనా పొందితే, దానికి నా పూచీ ఏం లేదు. ఏమంటే, గురుమూర్తి

పట్ల తప్ప నాకు మరెవ్వరి పట్లా ఏ భావనా లేదు. ఉన్నా దాన్ని ఈ కథ రూపేణా వ్యక్త పరచవలసిన అవసరమూ లేదు. అంతేకాదు, గురుమూర్తి, విశ్వపతి తప్ప మరెవ్వరి తోనూ నా కే విధమైన సంబంధమూ లేదుకూడా. విశ్వపతి మాత్రం నా దృష్టిలో మంచివాడే. సరే! మరి కథలోకి వెళదామా?

## 4

విజయవాడలో చదువుకుంటూ ఉండేవాడు గురుమూర్తి. ఉడికే దాకా అన్నం పెట్టవద్దన్నట్లుగా మాధురి కనిపించేదాకా గురుమూర్తికి ప్రేమ అన్నా, పెళ్ళి అన్నా, కామం అన్నా, కాంత అన్నా పరమ అసహ్యంగా ఉంటూండేది. సంసారం అంటే జంఝాటం అనేది అప్పట్లో అతని స్లోగన్. ఈ అసహ్య భావన అతనికి సుమారు జ్ఞానం వచ్చిన నాటి నుండీ, అంటే అతని పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయం నుండీ ప్రారంభమై, డిగ్రీ పూర్తి చేసే నాటికి పెరిగి, మొక్కై, మానై, వేళ్ళు తన్ను కొని చెట్టై, ఊడలు దింపుకుని మహా



హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్

వృక్షమై, అతణ్నొక'సన్యాసి'గామార్చింది. అయితే, ఏ క్షణంలో అయితే అతనికి ఎమ్. ఎస్సి. లో మాధురి కనిపించిందో, నాటినుంచీ మొదలు పెట్టి ఏడాది ఆమె 'సన్నిధి'లో (అంటే 'ఉనికి'లో మాత్రమే. ఆమె ఎప్పుడూ ఇతనితో ఎక్కువగా మాట్లాడి ఎరగదు.) ఈ 'విష వృక్షం' (అతనే వాడా డీ పదం) 'ఆరాధనా నందనోద్యానవనం'గా మారింది. ఈ కథకి ఉపకథగా ఇతనికి జార్జితో పరిచయం ఏర్పడటం, ఇతను (గురు మూర్తి) అతని పరిచయాన్ని గొప్పగా ఆదరించక పోయినా, నిర్లక్ష్యం చేసినా ఎందుకో జార్జి ఇతనితో పరిచయాన్ని చాలా ఎక్కువగా, బలవంతాన పెంచుకోవ డం, ఈలోగా ఇతనికి ఉద్యోగం రావడం జరిగింది.

ఉద్యోగ రీత్యా ఉన్న ఊరు వది లేస్తూ, గురుమూర్తి తన ఆరాధనను వివరిస్తూ మాధురికి ఒక చాలా పెద్ద లేఖ వ్రాసి, దాన్ని ఆమెకు అందజేసే మీడియేటర్‌గా జార్జి సహాయం అర్థించాడు. జార్జి మహదానందంతో ఒప్పుకున్నాడు ( ఈ విషయంలో జార్జి గురించి నా కేం తెలియదు. అతని భావనలూ, ప్రవర్తనా, మనస్తత్వం వగైరాలగురించి నే నే విధమైన ఆలోచనా పెట్టుకోలేదు ).

ఆ సందర్భంలో గురుమూర్తి జార్జితో 'నీ లాంటి మిత్రుడు మరి నాకః లేనే లే' డన్నాడు, 'మనది జన్మ జన్మల బాంధవ్యం' అన్నాడు. ఇంకా చాలా చాలా అన్నాడు. జార్జికూడా ఇలాటి మాటలే ఏవో అన్నాడు. ఆలా పరస్పరం అనుకోవటంలో పొళ్ళిద్దరూ, 'జపం మాని లొట్టలు మీద పడ్డట్టు' మాధురి విషయాన్ని కొద్దిగా పక్క పెట్టి, 'తమ స్నేహం చాలా గొప్పది సుమా! ఎంత గొప్పదో! ఎంత విశిష్టమైనదో!' అని— ఈ విధంగా ఆలోచించటం మొదలు పెట్టారు. మొదలుపెట్టి ఆ విధమైన 'ఆదర్శమిత్రుల' పాత్రలను ఇద్దరూ చెరో ఊర్లో ఉండి, 'నటించడం' ( ఇది విశ్వపతి వాడిన మాట ) మొదలు పెట్టారు.

"మాధురి ఈ రోజు నిన్నడిగింది. ఈ రోజు నాకు చాలా సుదినం" అని జార్జి ఉత్తరం వ్రాసిన రోజు గురుమూర్తికి ఉల్లాసపు మూడ్.

"ఈ రోజు నాకు తలనొప్పి వచ్చింది. నిన్ను చూడాలనిపించింది. నిన్ను తలుచు కుని ఏడ్చానుకూడా." జార్జి ఇలా వ్రాస్తే ఆ రోజు గురుమూర్తికి సారో మూడ్.

ఆ రోజు గురుమూర్తి ఆఫీస్‌లో మూర్ఛపోయాడు ( "నేను నమ్మలేను. ఐ కాంట్ హెల్పిట్" — విశ్వపతి ). మేము అర్ధ రోజు సి. ఎల్. పెట్టి, అతణ్ని రూమ్‌కి తీసుకు వెళ్ళి, ప్రథమ చికిత్స చేసి, ఓదార్చాను. అతను కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ తన ప్రేమ దేవత, తన మాధురి తనను అపార్థం చేసుకున్న వైనం, తిరస్కరించిన వైనం చెప్పాడు. జార్జి ఉత్తరం చూపించాడు.

అప్పుడే చెప్పాడు గురుమూర్తి తన ప్రేమకథని వివరంగా. తన మాటలుగా, తన భావాలుగా నే నడుగకుండానే చెప్పాడు. వినకుండా ఉండే మానవాతీత సంస్కారం కాని, విని అతనిపై చులకన భావన ఏర్పరుచుకోకుండా ఉండే దైవత్వం కాని నాకు లేవు.

"ప్రతి మనిషికీ మధ్యాహ్నం పన్నెం డింటికి ఆక లెయ్యడం ఎంత సహజమో, పదిహేడు, ముప్పై ఏళ్ళ మధ్య యౌవ నంలో స్త్రీ పురుషులకి పరస్పర సాహ చర్యం భౌతికంగా, మానసికంగా అంతే అవసరం. ఆ అవసరాన్ని మానవ జీవన గమనానికి అనుగుణంగా మార్చే సిద్ధాం తాలే పెళ్ళి, సంసారం వగైరాలు. వీటికి అనవసర ప్రాధాన్యం అధికంగా ఇచ్చి, మానవ జన్మకి పరమ ఉత్కృష్ట ధ్యేయాలు ప్రేమ, పెళ్ళి — ఇలాటివే అన్నట్లుగా పిచ్చి పిచ్చిగా మాట్లాడ్డం చాలా తమాషాగా, విచిత్రంగా ఉంటుంది. ఆఫ్‌కోర్స్, ఆ విషయం ఆ వయస్సులో బోధ పడదనుకో." విశ్వపతి అన్నాడు ఈ విషయాలన్నీ అతనికి చెప్పినప్పుడు.

రెండు, మూడు రోజులు గురుమూర్తి భోజనం చెయ్యలేదు. నాకు ఆశ్చర్యం వేసిన మాట నిజం— అంత తీవ్రంగా ప్రేమించాడా ఆ అమ్మాయిని ఇతను? ఇతను మరి తేరుకో గలడా? అనిపించింది. నాలుగైదు రోజుల్లో మామూలు మని షయ్యాడు గురుమూర్తి. ఒక నెల్లాళ్ళ పాటు ఎలాంటి మూడ్స్ లేకుండా మామూలుగానే ఉన్నాడు.

"ఏమండీ,మూర్తి!ఈమధ్య నెల్లాళ్ళ జార్జి గురించేమీ మాట్లాడ్డం లేదు?" విశ్వపతి ప్రశ్నించా డొక రోజు గురుమూర్తిని, నా వైపు తమాషాగా చూస్తూ. క్షణంలో సగం సేపు గురు మూర్తి దొరికి పోయిన దొంగలా మొహం పెట్టి, మరు క్షణం తేరుకుని, మెల్లగా మాట తప్పించ గలిగాడు. గమనించ గలిగాను నేను. ఈ సారి అతని మీద జాలి మాత్రమే పడగలిగాను.

ఆశ్చర్యం, వెగటు, ఏవగింపు, కోపం, నవ్వు, వెటకారం వగైరా రంగులన్నీ మార్చుకుని, ఆఖరికి 'జాలి' రంగును స్థిరంగా ధరించింది గురుమూర్తి మీద నా అభిప్రాయం అనే ఊసరవెల్లి. అయితే, అతని పట్ల నాలో ఇంత చులకన భావం ఉందని,ఇప్పటివరకూకూడా అతనికి తెలియదు. కారణం ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని, భౌతికంగా కాని, మానసి


రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా తెగని రోమ మోడువల్ల అవమానం భరించండి లేక...



ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడి చర్మాన్ని పట్టులా కోమలంగా ఉంచుకోండి



క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమ ములను క్రీముతో తీసివేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! మీ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.




**ఎన్ ఫ్రెంచ్** హెయిర్ రిమూవర్
అనవసరమైన రోమముల నుండి
విముక్తికి వాంఛనీయమైన క్రీమ్
రెండు సైజులలో లభించును 40 గ్రా. & 75 గ్రా.
Licensed user of TM : Geoffrey Manners & Co. Ltd.
126 HR 242 Tel

కంగా కాని నా వల్ల ఎవరూ, ఎప్పుడూ హర్ట్ కాకూడదు అనేనా మనస్తత్వం.

**6**

రెండు, మూడు నెలలు మాధురి, జాబ్స్, స్నేహం, మూడ్స్ వగైరా పదాలకి దూరంగా అందరి లాగా గడిపిన మూర్తి సడన్‌గా మళ్ళీ 'మేన్ ఆఫ్ మూడ్స్'గా మారిపోయాడు. అమితానందం, మహా దుఃఖం; గొప్ప మౌనం, అతి వాగుడు, నవ్వు కన్నీరు, ఏడుపు కన్నీరు— ఇలాటి పరస్పర వ్యతిరేక భావ సంచయాల గల అద్భుతమైన ఫీలింగ్స్‌తో మళ్ళీ రెండో అంకం ప్రారంభించి, అమో ఘంగా 'అభినయిస్తూ' (విశ్వపతి మాట: బహుశా అభినయం కాకపోవచ్చు లెండి) క్రమంగా మళ్ళీ నా చేత ఓదార్చబడి, అసలు విషయం చెప్పాడు. ఇది గురుమూర్తి ప్రేమకథ నంబర్ టూ. ఈ సారి అతను వసుధ ప్రేమ పిచ్చిలో పడి, ఉత్తర ప్రత్యుత్తరాల తతంగం అతి ముమ్మరంగా, డైరెక్ట్‌గా ఆమెతోనే నడిపాడు.

• • •

"అసలు అంత అందమైన వసుధ నన్ను ప్రేమించడం నాకే ఆశ్చర్యంగా ఉంది." మొదలు పెడుతూ అన్న మాట ఇది గురుమూర్తి. అలా అనడానికి కొంత వెనక భూమి (బాక్‌గ్రౌండ్) ఉంది.

గురుమూర్తికి తొమ్మిదో ఏట నుంచీ తెలుగు నవలలు చదవటం, తెలుగు సినిమాలు దొంగతనంగా చూడటం అలవాటై, పదో ఏట నుంచీ తను నవలా నాయకుడు లాగానో, సినిమా హీరో లాగానో చాలా అందంగా లేడనే విషయాన్ని గ్రహించిన వాడై, ఆ విషయమై తరుచు బెంగ పడుతుండే వాడు. అతనికి ఆ వయసు నుంచీ, నిజం! ఆ వయసు నుంచే ఏ అమ్మాయికూడా తనని మనఃస్ఫూర్తిగా ప్రేమించదు అనే నమ్మకం, తద్వారా విచారం పట్టుకున్నాయి. (ఈ కారణం గానే కొన్నాళ్ళు అతను 'సన్యాసి' అయ్యాడు మానసికంగా. అవును మరి! అందని ద్రాక్షపళ్ళు పుల్లనేగా!)

గురుమూర్తి దగ్గర రెండు, మూడు సిద్ధాంతా లున్నాయి. ఒకటి: ఆడది మగాణ్ణి అందం చూసి కాని, ప్రతిభ చూసి కాని, ధనం చూసికాని ప్రేమిస్తుంది. 'గుణం' అనేది మెటీరియల్ కాదనీ, కాబట్టి దట్ కెనాట్ బీ టేకెనింటు అక్కౌంటనీ ఈ సిద్ధాంతంలో భాగం. రెండు: తనకి బ్రహ్మాండమైన అందం కాని, ఏ ఫీల్డ్‌లో నైనా ప్రత్యేకమైన ప్రావీణ్యం కాని, ధనం కాని లేవు కనక తనని ఏ అమ్మాయీ ఎంతమాత్రః మనఃస్ఫూర్తిగా ప్రేమించదు. ఈ సిద్ధాంతం ప్రకారం అత నంటాడూ—

"నాకు పెళ్ళి కాకపోదు. అవుతుంది. మగవాణ్ణి కావటం చేతనూ, నాలుగు రాళ్ళు తెచ్చుకుంటూ ఉండటం చేతనూ ఏ అభాగ్యురాలో నాకు దొరుకుతుంది. అయితే, అది ఎంత అభాగ్యురాలైనా నన్ను కృతజ్ఞతతో చూస్తుందేమో కాని, ప్రేమతో చూడదు. గౌరవించగల దేమో కాని, అనురాగంతో ఆదరించ లేదు."

మూడు: ప్రేమించటం కన్నా ప్రేమించబడటం చాలా గొప్ప. ఇది గురుమూర్తి తన డైరీలో వ్రాసుకున్న ఒక ఇంగ్లీ సామెత. దీని ప్రకారం అత నంటాడూ— "ప్రేమించ బడితేనే జీవితం నందనవనం అవుతుంది. నేనూ మనిషినే! నాకూ కోరిక లుంటాయి. హేమమాలిని లాంటి అందమైన స్త్రీ నాకు భార్యగా కావాలి అని నాకూ సహజంగా ఉంటుంది. అయితే, నా మట్టుకు నేను హేమమాలినిని ప్రేమించేసి కూర్చుని, ఆమె నన్ను ప్రేమించటం లేదే అని ఏడిస్తే దానిలో అర్థం ఏముంది? ఆమె చేత ప్రేమించ బడే అర్హత నాకు లేదు కదా? ("నీ అందం గురించి మరీఇంత ఇన్‌ఫీరియారిటీ అవసరం లేదోయ్, మూర్తీ! నువ్వు... ఫరవాలేదే?" విశ్వపతి నిజంగానే అన్నా డీ మాట. ఇలాకూడా అన్నా డింకా: "నువ్వు ఫరవాలేదే అన్న సంగతి నీ అంతరాత్మకు తెలిసే ఉంటుందే! బికాజ్ ఇటీజ్ ఎ ఫాక్ట్. మరి అలాంటప్పుడు ఈ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌ను ఎవరి కోసం అభినయిస్తున్నట్లు?) అందువల్ల పక్కన పెట్టి, నా కన్నా తక్కువ అందం ఉన్న అమ్మాయిని ప్రేమించి, ఆమె చేత 'నిజంగా' ప్రేమించ బడతాను."

"ఇక్కడే ఘోరంగా దెబ్బ తిన్నాడు గురుమూర్తి. అతని అంచనా ఎలా దెబ్బ తిందంటే, తన కన్నా అందం తక్కువైన అమ్మాయిని తను ప్రేమిస్తున్నట్లు తెలిస్తే, ఆ అమ్మాయి మురిసి, మూడు గంతు లేసి, ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బైపోయి, తనని దేవుడితో సమానంగా ప్రేమించాలి కదా? ఇదీ అతని అంచనా ("అందుకే అందం తక్కువైనా, తెలివి తేటలూ, సౌజన్యం, సౌశీల్యం ఉన్న మాధురిని ప్రేమించాను—" గురుమూర్తి ఉవాచ). ఇక్కడ ఇంకొ చిన్న రకం ఆత్మ వంచన. అతను 'నా' (లోకం) కళ్ళతో మాధురిని చూస్తే ఆమె అందహీనంగా కనపడేదేమో? కాని, అతని కళ్ళకి ఆమె— హేమమాలినీ కాకపోయినా— అందగత్తె!


(ఈ విషయం ఒకసారి స్వయంగా అతనే నా దగ్గిర ఒప్పుకున్నాడు లెండి— సీక్రెట్‌గా.) కాబట్టి మాధురి విషయంలోకూడా అందం పట్ల అతని స్వార్థం ఏమీ త్యాగం చేయబడలేదు. అతని అంతరాత్మ అతని కళ్ళ తోనే మాధురిని చూసి, 'ఈమె నన్ను అంగీకరిస్తుందా?' అనుకుంది. కాని, అతని మనసు, మస్తిష్కం, నమ్మకాలు వగైరాలు మాత్రం, 'నా' కళ్ళతో మాధురిని చూసి, 'ఆఁ ఆమె నన్ను కాదనే అవకాశాలే లేవు' అనుకుని ఆమె తిరస్కారానికి ఆశ్చర్యం పట్టలేనట్లు బాహ్యాభినయం చేశాయి నోరు తెరిచి. (అంతరంగానికి అసలు సంగతి తెలుసుగా!) ఇక ఆ విషయంలో అతని 'విషాదం' మటుకు కొంత వరకూ నిజమైనదే. అది దెబ్బ తిన్న అతని 'ఆశ' తాలూకు నిడుపు."

విశ్వపతి నా మనోగతాభిప్రాయాన్నే ఈ రూపేణా కుండ బద్దలు కొట్టి వ్యాఖ్యానించాడు.

ఆ విధంగా అతని ఫస్ట్ కేస్ అతనికి అపజయంలో విజయాన్ని అందించి, (అతని ప్రాక్టికల్— ఆశ ఫ్లాప్; అతని థీరీ 'ఏ అమ్మాయీ నన్ను ఇష్టపూర్వకంగా ప్రేమించదు' — సక్సెస్) ముగిసింది.


ఇక అతని సెకండ్ కేస్, అతనికి విజయంలో అపజయాన్ని రుచిచూపిస్తూ మొదలైంది. చాలా అందమైన వసుధ "నిన్ను ప్రేమిస్తున్నాను" అని స్వయంగా అతనితో అనటం అతని 'ఆశ'కువిజయమే. ఎటొచ్చీ అతని థీరీ వల్టీ కొట్టింది ("అతనికి సంతోషమేగా!" విశ్వపతి). దానికి తనూ ఆశ్చర్యపోయా డనుకోండి ("పోలేదు. అభినయించాడు"— పతి).

వసుధతో అతని ప్రేమ విషయం నాకు చెప్పినప్పుడు నేను ఇంక తట్టుకో లేక గట్టిగా తిట్టేశా నతణ్ణి మొహం మీదే. దాని కతను డ్రమెటిక్‌గా, "పవిత్రమైన దైవత్వాన్ని భాసించే ప్రేమ స్వభావం మీ వాస్తవిక వాదులు ఎప్పుడూ అంగీకరించరని నాకు తెలుసను కోండి. రాధాకృష్ణుల ప్రేమను అంగీకరించి ఆరాధించే మీరు, లైలా—ఖయస్, దేవదాస్—పారూ, హీరా—పన్నాల ప్రేమ అమరమని కీర్తించే మీరు, నన్నెందుకు నిందిస్తున్నారో నా కర్థం కావటం లేదు. విధి మమ్మల్ని భౌతికంగా



వేరు చేసి ఉండవచ్చు. అంతమాత్రాన మేము మా పవిత్ర ప్రేమను చంపుకోవాలా? అఖండంగా, అజరామరంగా వెలిగే మా ప్రేమజ్యోతి ఆరిపోయినట్లు నటించాలా? ఎందుకు? లోకం కోసమా? సమాజం కోసమా? ఐ డోంట్ కేర్ ఫర్ దెమ్'' అన్నాడు. అసలు విషయం ఇది:

విజయవాడలో పక్క పక్కనే గల స్వంత ఇళ్ళలో పాతికేళ్ళకి పైగా మంచీ కాపురం ఉంటున్నారు వసుధ, గురుమూర్తుల కుటుంబాలు. వీళ్ళిద్దరూ అక్కడే పుట్టారు. వసుధే ఏడాది ముందు పుట్టింది. రెండు కుటుంబాలు చెరో కులం. ఆర్థికంగా వసుధది పైచేయి. అయినా, ఆ రెండు కుటుంబాల సఖ్యతకీ, సత్సంబంధాలకీ ఈ 'గోడలు' అడ్డు రాలేదు. రెండు కుటుంబాలూ ఒకే కుటుంబం అన్నంత సన్నిహితంగా కలిసి




ఉంటారు. వసుధ, మూర్తుల బాల్యం ఒకే ఇంట్లో గడిచినట్లు గడిచింది. ఇద్దరూ కలిసి మొగుడూ పెళ్ళాలాట ఆడుకునే వారు. వసుధ గురుమూర్తి కన్నా బాగా ముందే 'పెద్దదై' పోయింది. పదిహేనేళ్ళ వసుధ పెళ్ళి పందిట్లో, నూనూగు మీసాలైనా రాని, బాల్యం వదలని, నిక్కర్లు తొడిగే పధ్నాలుగేళ్ళ గురుమూర్తి 'పిల్లకాయ'గా పెద్దలతో పిలవబడుతూ సందడిగా తిరిగాడు (''ఎవరో వసుధ మెళ్ళో తాళిగట్టే ఆ క్షణాన నా గుండెలో నాకే తెలియని ఏదో మంట రేగి, ఒంటరిగా, దూరంగా పోయి, వెచ్చని కన్నీటితో ఆ మంటని చల్లార్చుకున్నాను'' అన్నాడు గురుమూర్తి నాతో ).

కాపురానికి వెళ్ళిన వసుధ నాలుగేళ్ళ తరవాత భర్త చేత దాదాపు వదిలివేయబడి, పుట్టింట్లో చేరింది. ఏవో ఇరు కుటుంబాల స్పర్ధలూ, వగైరా కారణాలేవో. పత్రికలూ వగైరాల్లో మునిగి, కాలక్షేపం చేస్తోంది వసుధ. గురుమూర్తి కుటుంబం, వాళ్ళ కుటుంబం రాకపోకలూ, చనువూ మామూలే. ఎటొచ్చీ గురుమూర్తి మాత్రం 'సన్యాసాశ్రమం' లోనూ, కాలేజీ రాజకీయ రంగం ద్వారా సమాజ సేవ చేసే కార్యకలాపాల్లోనూ అత్యంత ముమ్మరంగా మునిగిపోయి, వసుధ ఉనికిని అట్టే ప్రత్యేకంగా పట్టించుకోలేదు. ఆ కార్యక్రమాల తరవాత మాధురి అతని ఆలోచనా వేయాన్ని పూర్తిగా ఆవరించి, వసుధః ప్రవేశించనివ్వలేదు. ఆ తరవాత, బాగా తరవాత, మొదటి ప్రేమ కథ విషాదం లోంచి కోలుకున్న తరవాత గురుమూర్తి ఒకసారి సెలవు పెట్టి ఇంటికి వెళ్ళాడు.

అప్పుడతని మనస్సు నిర్మలంగా ఉంది. సన్యాసం, బిజీ కార్యక్రమాలు వగైరా మేఘాలు అతని మానసాకాశాన్ని ఆవరించి లేవు. మాధురి లాటి మత్తేదీ పట్టి లేదు మనస్సుని. క్లీన్‌గా, ఖుషాగా, మామూలుగా ఉంది. అప్పుడతని వయసు ఇరవై మూడు.

మొదటిసారిగా అప్పుడే గమనించాడు గురుమూర్తి, హేమమాలిని కన్నా వంద రెట్లు అందమైన, ఇరవై నాలుగేళ్ళ వసుధ ఎప్పట్లా రోజులో సగానికిపైగా తనింట్లోనే ఉంటూందనీ, తనతో ఎప్పట్లాగే మామూలు చనువుతోటే ఉంటూందనీ, ''ఏయ్! గుర్రంమూతీ!'', ''ఏయ్! శిష్య మూర్తీ!'' అని తనని చనువుగా, వేళాకోళంగా పిలుస్తోందనీ. అతని హృదయంలో ఎక్కడో ఏదో కలుక్కుమంది.


ఒకానొక దుర్ముహూర్తంలో వెర్రి సాహసం ఆవేశించింది గురుమూర్తిని ( సహజంగా గురుమూర్తి అప్పుడప్పుడు తన కొన్ని కొన్ని మూడ్స్‌లో అద్భుతమైన ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూంటాడు ). ఆ దుర్ముహూర్తంలో, ''వసూ! ఐ లవ్ యూ అన్న డైలాగ్ నేను నీతో అంటే నువ్వు ఏడుస్తావా?'' అని తమాషాగా అడిగాడు మూర్తి వసుధని.

''ఏడు పెందుకు?'' అడిగింది ఏడో క్లాస్ మాత్రమే చదివిన ఇరవై నాలుగేళ్ళ వసుధ. ఆమెకి ఆశ్చర్యంగానూ, తమాషాగానూ ఉంది తను ఎన్నో నవలల్లో చదివిన ఆ డైలాగ్, నిజ జీవితంలో, అందులోనూ చిన్నప్పట్నుంచీ తనెరిగిన మూర్తి నోటి వెంట వింటూంటే.

విజృంభించాడు గురుమూర్తి. ప్రేమ, ఆరాధన, రాధాకృష్ణులు, అమర ప్రేమ, తరతరాల ప్రేమ, చరిత్ర వగైరా వగైరా పదజాలంతో వీలైనప్పుడల్లా ఆ పది రోజులూ ఊదరగొట్టాడామెని. ఆమె పెళ్ళి వాడు తాను ఏడ్చిన వైనం వర్ణించాడు. చిన్నతనంలో తామాడుకున్న మొగుడూ పెళ్ళాలాటనీ గుర్తు చేశాడు. పెద్దల్నీ, సమాజాన్నీ ఎదిరించి నిలిచిన అనేకుల పవిత్ర ప్రేమజీవుల కథలు అనేకం చెప్పాడు. షేక్స్పియర్ కన్నా అతని భార్య కొన్నేళ్ళు పెద్దదని కూడా చెప్పాడు. రాధాకృష్ణులు మేనత్త మేనల్లుళ్ళనీ చెప్పాడు. కృష్ణుని వలచి, వరించి, తరించిన గోపికలంతా వివాహితలే నన్నాడు. ప్రేమ దైవీ సంబంధం అన్నాడు. అగ్నిహోత్రం కన్నా పవిత్రం అన్నాడు. దానికి మానవులు నిర్మించిన కులం, మతం, వావి, వరస, పెళ్ళి, సంసారం వగైరా కృత్రిమపు గోడలు అడ్డు రాలేవు అని కూడా అన్నాడు. ఆ శృంఖలాలను తెంచుకొని ఎచ్చి, తేజోమయమూ, దైవీ సంబంధమూ అయిన ప్రేమామృతం తాగితే పరమపదం వస్తుందన్నాడు. ఆ జీవన్మరణ, చర్విత చర్వణం నుంచి ముక్తికోసమే రుక్మిణి సమస్త బంధుమిత్ర, సంపదలని వదిలేసి శ్రీకృష్ణుడితో 'లేచిపోయిం' దన్నాడు. పైగా మనిద్దరిదీ 'ఏడేడు జన్మల బంధం' అన్నాడు. క్రితం జన్మలో చేసిన ఏదో పాపానికి ఈ విధంగా 'విడిపోయాం' అన్నాడు. అయినా, ఫరవాలేదని కూడా అన్నాడు. 'నీకు తెలియదుగాని అమాయకురాలివి కావడం వల్ల, నువ్వు చిన్నప్పట్నుంచీ నన్నే మనఃస్ఫూర్తిగా ప్రేమిస్తున్నావు' అన్నాడు. 'నువ్వు లేనిది ఒక్క క్షణం కూడా ఊపిరి పీల్చలేను సుమా' అనేసి కన్నీళ్ళు కూడా పెట్టుకున్నాడు.

ఏడో క్లాసే చదివిన వసుధకి ఈ డైలాగులూ, ఈ తతంగం చాలా అద్భుతంగా కనిపించాయి. ఏడో క్లాసే చదివిన వసుధ ఏడు పదులుపైనే తెలుగు నవలలు చదివింది. అందుకే మూర్తి మాటలన్నీ ఆసక్తిగా వింది. అందులో సగం ఆమెకి అర్థం కాలేదు. అలాటి వన్నీ నవలల్లో చదివింది తను. అందుకే ఇంకా అద్భుతంగా ఉంది. ఆ పైన మూర్తి ఆ ఫక్కీలో ఒకటి, రెండు ప్రణయ ప్రశ్నలు వేస్తే అదే పంథాలో జవాబులూ ఇచ్చింది. మూర్తికి ముద్దులూ ఇచ్చింది. అతను కాకినాడలో ఉంటే, అతనికి ప్రేమలేఖలు ఎలా వ్రాయాలో కూడా అతని దగ్గరే నేర్చుకుంది. అంతకుమించి ఇద్దరూ పైకి పోలేదు.

''ఆలోచించడం తెలిసిన దగ్గర్నుంచీ కూడా గురుమూర్తి అందమైన వసుధని ఆశిస్తూనే ఉన్నాడు. పెళ్ళి ద్వారా దూరమై పోయిన ఆమె ఎలాగా, ఎప్పుడూ ఇక తనకి అందదని తెలుసుకుని, ఆశ వదులుకున్నాడు. తన 'ఆశ' అనే 'మృగతృష్ణ' పరుగెత్తించిన ఎండమావుల వైపు పరుగులు తీసి, అవి అందక ఆయాసపడి, ఒక చోట కూర్చుని విశ్రాంతి తీసుకుంటూండగా, అతని ఆ ఆశకు 'వసుధ' అనే ఒయాసిస్ కనిపించింది. అందుకోవడానికి అందంగా ప్రయత్నించాడు. నీతిఅవినీతులకూ, ధర్మాధర్మాలకూ, సమాజపు కట్టుబాట్లకూ అర్థాలు అస్పష్టంగా ఉన్న ఈ రోజుల్లో, నిర్వచనాలు నిర్దిష్టంగా లేని ఈ రోజుల్లో, ఈ కాలంలో, ఈ సమాజంలో ప్రకృతి చేత కొద్దిగా ప్రేరేపించబడింది అమాయకురాలు వసుధ. అది ఆమె తప్పు



కాదు. మంచి చెడ్డ కూడదు కూడదు అనే తత్వజ్ఞానం ఆమె అమాయకత్వానికి లేదు. గురుమూర్తి కాక మరొక రకం వ్యక్తి చేతుల్లో ఆమె ఆ విధంగా ట్రీట్ చేయబడి ఉంటే, ఆమె ఈ పాటికి తన సర్వస్వం కోల్పోయి ఉండును. నిజానికి గురుమూర్తి భావనకి ధ్యేయం వసుధ తోడి 'అనుభవమే'. అయితే, అతను మనిషి. అంతరాత్మ ఉన్న మనిషి. ఆత్మని గట్టిగా ఎదిరించి ఏ పనీ చేయలేడు. అందుకే ప్రస్తుతానికి ముద్దులతో, కౌగిలితో సంతృప్తి పడ్డాడు. అవకాశం ఉన్నా, ఆత్మ అంగీకరించేదాకా పైకి పోడు. ఆత్మని అంగీకరింపజేసే ప్రయత్నంలోనే, వసుధకి నేర్పిన పాఠాన్ని కూడా 'తన'కి తనే నేర్పుకున్నాడు. ఆమెను నమ్మించడానికి చెప్పిన— తనది రాధాకృష్ణుల ప్రేమ అనీ వగైరా వగైరా అనే — మాటలతో 'తన'ని తనే నమ్మించుకుందుకు ప్రయత్నం చేశాడు. ఇంకా చేస్తున్నాడు. ఆమె ఉత్తరాలు చూసుకుని, ఇప్పటికీ ఇంకా ఇంకా 'తన'ను తాను ఆ 'పాపం' వైపు మరల్చుకోందుకు అంతస్సంఘర్షణ పొందుతూనే ఉన్నాడు." ఇదీ విశ్వపతి వ్యాఖ్యానం—గురుమూర్తి రెండో ప్రేమ కథపై.

## 6

రెండో ప్రేమ కథ మధ్యలోనే గురుమూర్తి మూడో ప్రేమ కథ భవానితో ప్రారంభమైంది. అది క్రమంగా పెరుగుతూ ఉండగానే రెండో ప్రేమ కథ ఉత్తర ప్రత్యుత్తరాల శర పరంపర వేగం తగ్గుతూ తగ్గుతూ సడన్‌గా ఆగిపోయింది. వసుధ వ్రాసిన ఆఖరి లేఖ నాకు నిర్లిప్తంగా చూపించాడు గురుమూర్తి.

"ప్రియమైన నా మూర్తీ! ఇన్నాళ్ళకి నా జీవితం కుదుటపడింది. ఆయన స్వయంగా వచ్చి, నన్ను ఆదరంగా తీసుకు వెళ్ళారు. ఇప్పటివరకూ ఆనందంగా వారి కౌగిలిలో సోలి, నువ్వు గుర్తుకు వచ్చి వ్రాస్తున్నాను. స్త్రీకి ఇంతకన్నా ఏం స్వర్గం కావాలి?

—నీ వసు."

"ఆ ఉత్తరం ఆమె మీద అతనికి ఆట్టే కోపాన్ని కలిగించదు. ఒక గొప్ప ప్రమాదం ( పాపం ) నుంచి బయట పడ్డట్టు ఆనందిస్తుంది అతని అంతరాత్మ. అతని 'ఆశ' కూడా ఆట్టే దుఃఖించదు. కారణం దానికి బొత్తిగా ఆధారం లేని పరిస్థితి కాదుగా? భవాని ఉందిగా!" గురుమూర్తి రెండో ప్రేమ కథకి పతాక వందనం ఈ విధంగా చెప్పాడు విశ్వపతి.

• • •


పది, పన్నెండేళ్ళ తరవాత మొట్టమొదటిసారిగా తన మేనమామగారి ఇంటికి వెళ్ళాడు గురుమూర్తి, బొంబాయి. ఆర్థికమైన అంతస్తులు ఈ రెండు కుటుంబాల్నీ అంత దూరంగా అన్నేళ్ళుంచాయి. కాని, మేనల్లుడు పెద్ద చదువు చదివి, చాలా మంచి ఉద్యోగంలో ఉన్నాడని తెలుసుకుని, మేనమామ స్వయంగా ఆహ్వానిస్తే, అభ్యర్థిస్తే తండ్రి అనుమతి మీద వెళ్ళాడు. ఇతను అక్కడకు వెళ్ళడానికి ముందే ఇతను వస్తున్నాడన్న కబురూ, ఇతని ఫోటో అక్కడికి చేరుకున్నాయి.

మేనమామ గారి ఇంట్లో — కాదు భవంతిలో — అడుగు పెడుతూనే మరదలు భవానిని చూశాడు. అతణ్ణి చూస్తూనే మెరుస్తున్న కళ్ళతో, ఆనందం ప్రస్ఫుటం అవుతున్నమొహంతో మాటా పలుకూ లేకుండా ఒక్క పరుగున ఇంట్లోకి పారిపోయింది. ఈ మూకీ చిత్రాన్ని చూసి, క్వశ్చన్‌మార్క్ పెట్టిన ముఖానికి మస్తిష్కం జవాబు చెప్పింది— 'భవాని మూగది కాదుటోయ్!' అని. భవాని ఇంతలో తల్లిని వెంటబెట్టుకుని వచ్చింది. ఎంతో ఆదరంతో అతణ్ణి ఆహ్వానించింది ఆవిడ.

ఆ క్షణం మొదలు అక్కడున్న ఇరవై రోజుల్లోనూ, తను ఈ ఇరవై మూడేళ్ళ కాలంలోను పొందని వింత అనుభవాన్నీ, అనుభూతినీ పొందాడు గురుమూర్తి.

భవాని లక్షాధికారి కూతురు. అందమైందనే చెప్పాలి. ఎటొచ్చీ జన్మతః మూగది. బాగా చదువుకున్నది. విజ్ఞానం,

లక్షలాది ప్రజలు ఏరి కోరి ధరించుచున్నవి




BISON

బైసన్

•బనియన్స్•అండర్ వేర్స్

•బ్రా•పెట్టికోట్•జట్టీస్

BISON KNITTING COMPANY TIRUPUR 638604.

మానేజింగ్ పార్ట్నర్: మిస్టర్ వి. రామస్వామి

సంస్కారం సమపాళ్ళలో ఉన్న యువతి. వినయం, విధేయత పెట్టని సిరులామెకి.

ఇంతకీ గురుమూర్తి భవాని వల్ల పొందిన వింత అనుభూతి ఏమిటయ్యా అంటే, అతని పట్ల ఆమె చూపిన ఎడ్మిరేషన్!

నిజంగా చాలా ఆశ్చర్యపోయాడు గురుమూర్తి. అతను కలలో కూడా ఎప్పుడూ ఊహించలేదు — కనీసం తనకన్నా అన్నీ తక్కువ అర్హతలే ఉన్న స్త్రీ అయినా సరే, తనను ఏ విషయంలో నైనా, ఎప్పుడైనా మనస్ఫూర్తిగా మెచ్చుకుంటుందని. పురుషుల మెప్పుదలతో, ఒప్పుదలతో అతనికి సంబంధం లేదు. ఒక నిజాన్ని ఒప్పుకుని తీరాలంటే, పదిమంది మెచ్చుకోగలిగిన లక్షణాలు కొన్ని గురుమూర్తి వద్ద ఉన్నాయి. అతను అద్భుతంగా కాకపోయినా, కర్ణపేయంగా పాడగలడు. చాలా తెలివైన స్టూడెంట్‌గా, చాలా మంచి స్పోర్ట్స్ మన్‌గా, మంచి వక్తగా పేరు పొందాడు. అయితే, ఎటొచ్చీ చిక్కు ఎక్కడున్నదంటే, బంధువులూ, మిత్రులూ ఎవరైనా తనని నిజంగానే మెచ్చుకున్నా అతనికి అనుమానంగానే ఉండేది. "మీ రంతా చెప్పే గొప్పతనమే నాలో ఉంటే, ఏ ఒక్క అమ్మాయీ కనీసం మెచ్చుకోలుగా చూడనైనా చూడలేదేం? మీ రంతా అనవసరంగా నన్ను 'కాకా' పడుతున్నారు" అనేవాడు. తాను ఫలానా ఫలానా అర్హత లున్నవాడు అని తెలుసుకోవడంకోసం అమ్మాయిలను గీటురాయిగా ఎంచుకున్నాడు. అయితే, ఆ గీటురాయి ఇప్పటివరకూ ఏ విధంగానూ పనిచేయకపోవడం వల్ల తన మీద తనకే అపనమ్మకం కలిగి, ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సుతో బాధపడుతుండేవాడు. కనీసం వసుధ కూడా అతణ్ణి ఎప్పుడూ దేనికీ మెచ్చుకోలేదు ("పాపం, ఆమె తప్పేం లేదు. అమాయకురాలు! అతని అర్హతలను నిర్దేశించే ఏ ఒక్క కారణమూ ఆమెకి తెలియదు. ఆమె బొమ్మ. … కిష్టమైన మాటల్ని … నేర్పి, ఆమె నోట … వాడు గురుమూర్తి. ఇంక … అతని గొప్పతనాన్ని … లేదనీ, గుర్తించలేదని … దేనికి?" విశ్వపతి ఉవాచ).

అటువంటిది, భవాని అతను … ప్రతి పనినీ మెచ్చుకుంటున్నట్టు చూస్తూంటే అతనికి మతి పోయేది. … ఇచ్చినంత 'కిక్' వచ్చేది. అతను ఆమెతో మాట్లాడుతూంటే మహా పరవశంగా వినేది ఆమె. (ఈ విషయంలో ఆమె నటించలేదు. ఎదుటి మనిషిని, అందులోనూ అమ్మాయిని నిలబెట్టేసేట్లు మాట్లాడగలిగే వాక్చమత్కృతి ఉన్నది గురుమూర్తి వద్ద). అంతేకాదు, "బావా! నువ్వెంత బాగా మాట్లాడతావు!" "మళ్ళీ ఆ పాట మరో సారి పాడవా, బావా!" "వర్డ్స్‌వర్త్‌నీ, కీట్స్‌నీ, మిల్టన్‌నీ ఎంత చక్కగా ఎనలైజ్ చేశావు, బావా!" "ఈ సూట్లో నిజంగా చాలా అందంగా ఉన్నావు, బావా!" (ఇదీ నిజమే! అప్పుడప్పుడు కొన్ని ప్రత్యేక వాతావరణాల్లో గురుమూర్తి చాలా అందంగా కనిపిస్తాడు) — ఇలాంటి ఎన్నో వాక్యాలు … ఉండేది. ఆమె మాటలు అతని కిచ్చిన మత్తు, ఏ మధువు ఇప్పటివరకూ ఎవరికీ ఇవ్వలేదేమో?

ఇక్కడ గురుమూర్తి చేసిన ఒక విషయం వింటే 'ఇతని వింత దుర్మార్గ మేమిటి?' అనిపించింది నాకు. అడిగేశాను కూడా — "అదేం పని?" అని. అతను నవ్వేసి ఊరుకున్నాడు.

అసలతను బొంబాయి వెళ్ళేటప్పటికే గొంతుదాకా వసుధ ప్రేమ ఊబిలో ఉన్నాడు. అక్కడ ఇరవై రోజులున్నా, భవాని అతనికి ఎంత చేరువగా వచ్చినా, అతని ఆలోచనా వలయం వసుధని చుట్టుకొని ఉండటం వల్ల భవాని గురించి, 'ప్రత్యేకంగా', వ్యక్తిగతంగా ఏమీ ఆలోచించలేదు. ఇక్కడివరకూ బాగానే ఉంది. ఇక్కడే ఆ అమాయకురాలి జీవితంతో ఆడుకోవడానికి సిద్ధపడ్డాడు.

పుట్టి పెరిగిన ఇన్నేళ్ళుగా అతనికి తనని మెచ్చుకోలుగా, ఆరాధనాపూర్వకంగా చూసిన ఏ అమ్మాయీ తారసపడలేదు, భవాని తప్ప. ఇక్కడ చక్కని అవకాశం దొరికింది. తనని మెచ్చుకున్న పాపానికి ఆమె మీద అతను సమ్మోహనాస్త్రం వేశాడు. చెప్తానుగా — అతని వద్ద ఆడపిల్ల … మెరిసిపోయే … విధంగా మాట్లాడే విద్య ఉందని? అసలు నిజమైన సంస్కారవంతుడైతే, ఆ అమ్మాయి మీద తనకు ఏ విధమైన … చేసేవాడు … వేరే అమ్మాయి … ఉన్నట్టు … ఆ అమ్మాయి ఏదో ప్రత్యేక భావాన్ని పెంచుకుంటూందని … తోనే తుంచేసేవాడు. అంతేగాని, పెంచుతూ ఉన్న ఆ భావాన్ని వేరెయ్యకుండా నీళ్ళు పోసి ఇంకా ఎదగనిచ్చాడు. అయితే, గురుమూర్తి అలా చేశాడు. అలా చేయడంలో ఆ అమ్మాయి తన పట్ల పెంచుకుంటున్న ఆ 'ఏదో' భావాన్ని చూసి చూసి, పెంపుడుచేసి తను ఆనందం పొందాడే గాని, తను గర్వంతో పొంగిపోయాడు గాని (తను కావాలనుకుంటున్న వ్యక్తి తనని ప్రేమిస్తూంది. పైగా తను పెద్దగా ఇంటరెస్ట్ చూపించని, నిర్లక్ష్యం చేస్తున్న వ్యక్తి కూడా మోహపరవశంగా తన చుట్టూ తిరుగుతూంది. ఎంత గొప్ప!) భవాని పక్షంగా ఆలోచించలేదు. అప్పుడు మరి! తన స్వంత ఆనందాన్ని ఎవరెవరి పక్షంగానో ఆలోచించి ఎందుకు చంపుకోవాలి?

"దీన్ని ఎవడికిచ్చి చేద్దామన్నా వాడు దీని ఆస్తినే గాని, దీన్ని ప్రేమించడు గదా అన్న బాధ తినేస్తూందిరా!" అన్న మేనమామ మాటలకి చాలా జాలిపడ్డాడు గురుమూర్తి.

గురుమూర్తి తిరిగి వచ్చేశాడు. ఎంత కాదనుకున్నా భవాని ఆలోచనలు అతణ్ణి ముసురుకుంటున్నవి (వసుధ గురించి ఆలోచించే పాపం కన్నా భవాని గురించి ఆలోచించడమే నయం అని అంతరాత్మ బోధించింది కాబోలు. విశ్వపతి).

భవాని ఆలోచనల్లో అనుకున్న వేళకి వసుధకి ఉత్తరం వ్రాయలేకపోయాడు. భవాని ఆలోచనలు ఇంకా పచ్చిగానే ఉండగా, మేనమామ వద్ద నుంచి ఉత్తరం వచ్చింది. "నువ్వు వెళ్ళాక మా ఇంట్లో అందరినీ ఎంతో అసంతృప్తి బాధించింది. భవాని అయితే రెండు రోజులు ఖాయిలా పడింది కూడా." పులకించిపోయాడు గురుమూర్తి. కాగితం, కలం తీసుకున్నాడు. భవానికి ఉత్తరం వ్రాద్దా మనుకుని, ఆలస్యమైపోయినందుకు క్షమించమంటూ వసుధకి వ్రాసి పడేశాడు ("ధర్మం అయినా, అధర్మం అయినా ఎట్రాక్షన్ 'నేచురల్'గా వసుధవైపే ఉంటుంది, చూడు!" పతి).

అనుకున్న రోజుకి వసుధ నుంచి జవాబు రాలేదుగాని, భవాని స్వయంగా వ్రాసిన ఉత్తరం అందింది. ఏమాత్రం వికారం లేకుండా, ఎక్కువ తక్కువలు లేకుండా, ఎవరు చదివినా ఇబ్బంది లేనట్లు, చాలా పొలిష్డ్‌గా, పొలైట్‌గా, అంతేగాకుండా మూర్తి పట్ల ఎంతో ప్రియంగా వ్రాసింది భవాని. ఇక్కడి నుంచి వెంటనే జవాబు రెక్కలు కట్టుకుని వెళ్ళింది.

క్రమంగా వసుధ కరస్పాండెన్స్ ఫ్రీక్వెన్సీ తగ్గింది. ఉన్నట్టుండి తెగిపోయింది. ఈ తగ్గుదల నిష్పత్తిలోనే భవాని, గురుమూర్తుల నడుమ మళ్ళీ మూడో ప్రేమ కథని తెలియజేసే ప్రేమలేఖల జోరు ఎక్కువైంది. ఈ మూడో ప్రేమ కథ మిగిలిన రెండింటి కన్నా తీవ్రంగా సాగింది.

ఈ మూడో కథ సాగుతూండగానే గురుమూర్తి తన హృదయ ఫలకంమీద తన మొదటి ప్రేమ కథ అర్థంలేని సెంటిమెంటనీ, నేల విడిచిన సాము అనీ, తన రెండో ప్రేమ కథ యౌవనం నడిచిన ముళ్ళబాటలో, క్షామంతో కళ్ళు కనపడక నడిచిన విధానమనీ, తన ఈ భవాని తోడి ప్రేమ కథమాత్రమే సత్యమైనదీ, నిత్యమైనదీ అనీ మూడు 'స్థిరమైన' (టు!) స్టేట్‌మెంట్స్ వ్రాసుకుని, ఎర్రసిరాతో అండర్‌లైన్ చేసుకున్నాడు. ("ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటి కా మాట చెప్పి, అత్మనోరు వాక్యవలెన్!" పతి.)

సంక్రాంతికి ఇంటికి వెళ్ళాడు గురుమూర్తి. ఇంట్లో ఇతని పెళ్ళి విషయం కదిపారు. ఇతను భవానిని చేసుకోవాలని ఉన్నట్లు బయటపెట్టాడు. గయ్ మన్నారు పెద్దలు. వాళ్ళలా గయ్ మనే సరికి ఇతని రిబెల్యస్‌నెస్ మనస్సుకి (దీన్ని 'క్రూర వయసు తొలాకు మనసు' అంటాడు విశ్వపతి) పట్టుదల పెద్దగా వచ్చేసింది. "నేను ఈ జీవితంలో పెళ్ళంటూ చేసుకుంటే, భవానినే చేసుకుంటాను. లేకుంటే పెళ్ళే చేసుకోను" అని ఇంట్లో డిక్లరేషన్ ఇచ్చేశాడు.

"ఇంకా ఆట్టే మాట్లాడితే వళ్ళూడ గొడతాను. నోర్మూసుకో" అన్నారు అతని నాన్నగారు. అతను విసురుగా కాకినాడ వచ్చేశాడు. ఆ వేడిలో భవానికి విషయం వివరిస్తూ ఉత్తరం వ్రాసేశాడు. తనకు కానీ కట్నం అక్కర్లేదనీ, తను వాళ్ళ డబ్బు గురించి ఏమాత్రం ఆశపడటం లేదనీ (ఈ మాటమాత్రం నిజమే సుమండీ! ఇలాటి కొన్ని 'ఆదర్శాలు' చాలా గట్టిగానే ఆచరిస్తున్నాడు గురుమూర్తి), ఇప్పివా పుచ్చుకోబోడనీ, ఇంక భవానిని తన కిచ్చి చెయ్యడానికి అభ్యంతరం ఏమిటని అడుగుతూ మేనమామకో ఉత్తరం వ్రాసి పడేశాడు.

"మీ నాన్న, నేనూ మాట్లాడుకోవలసిన విషయాల్లో కుర్రవాడివి, నువ్వు స్వతంత్రంగా జోక్యం కలిగించుకోకూడదు" అని మేనమామ దగ్గర్నుంచి, "ప్రియాతిప్రియమైన బావా! ఎందుకు నా మీద నీ కింత దయ? పూజ్యులైన అత్తయ్య, మామయ్య అంగీకరించి, చల్లని ఆశీర్వాదం ఇచ్చాకే నేను నువ్విచ్చే ఈ వరం అందుకోగలను. లేకుంటే, నీ స్మరణతో ఈ జీవితాన్నిలా గడిపేయగలను" అని భవాని వద్ద నుంచి ఉత్తరాలు వచ్చాయి. భవాని ఉత్తరం చదివి, మరి ఇక మన గురుమూర్తి భూమికి జానెడెత్తులో నడవటం

మొదలు పెట్టాడు. ఇద్దరూ ప్రశ్నోత్తరాలు సాగించారు. ఆంధ్రజ్యోతికి ఉత్తరాల మీద ఉత్తరాలు వ్రాస్తుంటాడు. మొత్తానికి ఏదో తిరగా మోకా వచ్చాడు.

అంతకీ ఎలాగైతేనేం భవానీ పెద్దలూ అంగీకరించి ఆ ముహూర్తం పెట్టారు. ముఖ్యమంత్రి ఫర్ ఎడ్వాన్స్ అయిపోయింది, తన 'అఫీషియల్ లవ్ లెటర్' అందర్నీ భవానికి పోస్ట్ చేశాడు, శుభవార్త వినమ్మా.

వాళ్ళిద్దరు రోజుల్లో భవానినుంచి గురుమూర్తికి అధికార 'అనధికార పూర్వక ప్రేమ లేఖ' వచ్చింది. దానిలోని మేటర్ అది ద్వారా నేను చెప్పా లేదు, ఇక ఆ 'రాటక్ బోర్' చదువుకోవాలేదు. ఆ కవరునే అపురూపంగా చూస్తూ, "ఎక్కడి నుంచేమిటి వచ్చింది ఉత్తరం" అన్నాడు గురుమూర్తి.

అయ్యో! అదంటే సంగతి. 'లేతా కుడు' కథ పూర్తిచేసి, నన్ను కొన్ని ప్రశ్నలు వేసి, ఆ ప్రశ్నలకి జవాబులు చెప్పకపోతే ఈ కథ శ్రోతలు లేదా పాఠకులు నన్ను క్షమించరు పొమ్మన్నాడు.

ఇంత చిత్ర చాంచల్యం గల ఈ గురుమూర్తిని ఏం చూసి ప్రేమించింది భవాని? ఇందులో ఆమె పాత్ర ఎలాంటిది?

ఏది వైవాహిక, సాంసారిక జీవిత మైనా నమ్మకాల మీద మనుషుల మీద ఆధారపడి ఏదో స్థిరంగా నడుస్తుందా? లేక ఇది ప్రేమ తల్లాగే అస్థిరంగా, అస్థిరంగా, ఆధారం లేకుండా నడుస్తుందా?

గురుమూర్తి ఈ జబ్బ పాత్రలో నయానికి అర్థం ఏమిటి? కారణం ఏమిటి? భవానిని ప్రేమించటంలో అంత ఆనందాన్ని పొందుతున్నాడా గురుమూర్తి?

ఈ ప్రశ్నలలో ఒక్కదానికీ నాకు జవాబు దొరక్క విశ్వపతిని ఆశ్రయించాను ("ఏం? విశ్వపతికిమాత్రం ఎలా తెలుసు? అతను సర్వజ్ఞుడా ఏం?" అని మాత్రం అడక్కండి నన్ను మీరు. ఎందుకంటే, ఒకసారి ఇలాగే నాక్కూ మాకొచ్చిన అనుమానమే వచ్చి, విశ్వపతిని నిలదీశాను—"ఏం పతీ! అందరి ఆత్మల్లోకి దూరి చూడగల, అందరి అనుభవాల్ని పీల్చగల 'ఆత్మజ్ఞానివా' ఏం? గురుమూర్తిని ఎలా ఎనలైజ్ చేయగలవు?" అని. విశ్వపతి దానికి చిద్విలాసంగా నవ్వాడు. "మాడియర్! పదిహేడేళ్ళ నుంచి ముప్ఫై ఏళ్ళదాకా విస్తరించి ఉన్న ఈ నదిని దాటి, ఈ రోజు ఈ వలిష్టై పడిగట్టు మీద నిలబడి ఉన్నాను.



నేను వచ్చిన దారంటే మీరు వస్తున్నారు. నాకు తెలియదా మీ మార్గం?" 'మరి తెలిసి ఉన్న వాడివి గట్టు మీద నిలబడి, తమాషా చూడకపోతే, మధ్య దారిలో ఉన్న మాకు గైడెన్స్ ఇవ్వరాదూ?" "నాయనా! నువ్వు తింటే గాని, నేను ఎంత చెప్పినా నీకు 'రుచి' తెలియదు. 'రుచి' కోసం అన్వేషణకి బయలుదేరిన నిన్ను, నీకు అది అనుభవం అయేదాకా చూపటం తప్ప ఏం చెప్పలేను. అందుకే హిస్టరీ రిపీట్స్ ఎగైన్ ఎండ్ ఎగైన్. సింగ్స్ ద సేమ్ సాంగ్ ఎగైన్ ఎండ్ ఎగైన్" అన్నాడు వలిష్ఠ విళ్ళ ఎక్స్-సర్వీస్ మన్ విశ్వపతి).

నేను పట్టుకు వెళ్ళిన ప్రశ్నల్ని చూసి నాకేసి, పార్థుని చూసి నవ్విన పార్థసారథిలా నవ్వి అన్నాడు విశ్వపతి:

"నీ గవేషణ, అన్వేషణ ఇంకా 'తీర' దాకానే వెళ్ళాయేమో! జీవితాన్ని అర్థం చేసుకోవడానికి 'సిద్ధాంతం' ఒక్కటే పనికిరాదు. థియరీకి అనుభవం అనే పుస్తకం తప్పితంగా ఉండాలి. అది ఉన్న వాడు నీ కీ ప్రశ్నలే రావు.

తనలో ఏదో చూసో, మరో కారణంగానో తను దేవుడితో సమానంగా భవాని ప్రేమిస్తూండన్న విషయం ఖాయం గదా! అని గురుమూర్తి అంతరాత్మతో చెపుతాడు.

తన ఆస్తినీ, అంతస్తునీ కాకుండా కేవలం తనని, ఏదో కారణంగా బావ ప్రాణప్రదంగా ప్రేమిస్తున్నా డన్న విషయం తేటతెల్లమవుతూంది కదా! అని భవాని 'తన'కి తను చెప్పుకుంటుంది.

'ఎంతైనా మూగది' అంటుంది గురుమూర్తి అంతరాత్మ.

'మరీ అందగాడూ కాదు, మరీ ప్రతిభ ఉన్న వాడూ కాదు, మన పాటి ధనవంతుడైనా ఉన్న వాడూ కాదు' అంటుంది భవానిలోని భవాని.

'కన్నె కాన్నె అందమైనది వయస్సులో ఉన్నది, తెలివైనది, పైగా 'నన్నే' వరూ ఈ జన్మలో ప్రేమించరో అనుకున్న నన్ను గాఢంగా ప్రేమిస్తోంది. కాని, ఏదో స్వార్థపేక్షం, కేవలం గాఢంగా ప్రేమిస్తున్నట్లు నటిస్తోంది (ఈ అనుమానం, ఇలాటి అనుమానాలు, సముదాయింపులు నిత్యకళ్యాణ్ మాలం). ఇంకేం కావాలి? ఈ అవకాశం వదిలితే, నా జీవితంలో మళ్ళీ ఇలాటి మూగపిల్లైనా తిరిగి దొరకదు' అని గురుమూర్తి 'అంతర'; ఇటు బంధువులోనూ, అటు ప్రజల్లోనూ, పైగా భవాని హృదయంలోనూ నన్ను 'త్యాగశీలి'గా గుర్తించడలావుతారు!' అని ఏ మూలనుంచో గురుమూర్తిలోని 'అవకాశ వాదం'—ఇలా ఇన్నీ తెలిసి, అంత తృప్తితో ప్రశ్నించిన అతని అంతరాత్మని ఊరుకోబెడతాడు.

నా మూగ జీవితానికి ఉద్ధవపూడి మలోవా రాణి 'శ్రీధర్ దొరుకుతా' డనుకోవడం ఇద్దరికీ తెలిసి అప్పుడే భవానిలోని 'సవేశం' కలం లోకాల నుంచి అయిపోయినా తన అంతరాత్మ పోటు పొడుస్తుంది.

ఇలా వాళ్ళిద్దరూ తమలో తాము సర్వత్రమూ దాగుడుమూతలు ఆడుకుంటారు కొంతకాలం. వాళ్ళిద్దరి వివాహం అయిపోయాక కొంతకాలం పాటు ఈ దాగుడుమూతలాట అవసరం ఉంటుంది. తర్వాత వాళ్ళు ఆటోమాటిక్‌గా సంసారం, జీవితం అనే గాడిలో తిరిగే గానుగెద్దులై పోతారు. హృదయాలూ, అంధతలూ, మన్మథత్వాలూ, ఎటర్నల్ లవ్ వగైరా విషయాలు ఈ 'గానుగ' పరిధి మీద ఊహకి కూడా కనిపించవు. అంతరాత్మలు జీవితం గాడిలో పడ్డా, చచ్చిపోవు కాబట్టి, వాటితో ఎప్పుడూ దాగుడు మూతలాట ఆడుతూనే ఉండాలి. ఎటొచ్చీ పద్ధతుల్లే వేరుగా ఉంటాయి. ఉదాహరణకి—ఈ రోజు ఉదయం నుంచీ 'క్యూలో' అనే కుల గంటల తరబడి నిలుచుని ఉండగా కో-ఆపరేటివ్ స్టోర్సులో గుమాస్తా అయిన నా మిత్రుడు సుబ్బారావు ద్వారా ఇన్ఫ్లుయన్స్ ఉపయోగించి కిరసనాయిలు, పంచదార అడ్డదారిని తెచ్చుకోనా, మాననా' అనే సమస్య మీద అంతరాత్మతో డిస్కస్ చేస్తున్నాను. అయితే, ఎటొచ్చీ దాని నోరు నొక్కేసి మనుకో. లేకపోతే బతకలేం—చూడు! ఈ మరో స్టైనం, సుబ్బారావు ఇంట్లోకి పోయి రావాలి." మరేమీ ఉపన్యాసాన్ని చాలించి లేచాడు విశ్వపతి. ✻